Regd No H/NL 18

విడి ప్రతి 40 పైసలు

శుక్రవారం 10-10-75

నెల్లూరు శ్రీ లీలామహల్ లో
12-10-75 నుండి ఉదయం ఆటతో
క్రొత్త ఒప్పందంపై వచ్చిన అమెరికా
చిత్రాలలో మొట్టమొదటి చిత్రం.
ఆంధ్రప్రదేశ్ లో ప్రిమియర్ రిలీజ్
W. B. Presents
FREE BIE
AND THE BEAN
ఫ్రీబీ అండ్ ది బీన్
Stg: ALAN ARKIN,
JAMES CAAN

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 41

SAPTHAGIRI
HINDALIUM
దశరా కానుకలు
కొన్ని పాత్రల పేర్లు
హాట్ట్రీ తమ్మ
ఒ ఫెట్ డిష్
గరమా
డెకచి
కోకటైల్ ట్రే
చిక్కా
టిన్నె వెలి
మద్రాసు గంజ్
మహారాష్ట్ర టాట్
మైసూరు చట్టి
బొంబె ఆనంద్
ఢిల్లీ కటోరా
జర్మన్ ఎంట్రీ డిష్
జపాన్ బౌల్
అమెరికన్ పాట్
ఇంకా ఎన్నో. ఎన్నో....
విజయ హిండాలియం
డిస్ట్రిబ్యూటర్స్
చిన్నబజారు నెల్లూరు
Phone: 1515.

# ముఖ్యమంత్రిగా వెంగళరావు గర్వించదగిన మూడు ఒప్పందాలు

( మా హైదరాబాదు విలేఖరి )

ప్రధాని ఇందిరాగాంధి రాజకీయ వివేచనాశక్తి కారణంగానే ప్రతిష్ఠాయిలోనూ తలెత్తిన అవరోధాలను అధిగమించి సిమ్లా ఒప్పందం సాధ్యమయిందని పాకిస్తాన్ అధినేత భుట్టో అమధ్య అన్నాడు.

మరి ఆమె అడుగుజాడలలోనే ప్రభుత్వం సాగిస్తున్న ముఖ్యమంత్రి వెంగళరావుకూడా అదే ఒరవడిలో ఇరుగు,పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలు నిలపుకుంటున్నాడు. ఆటుమైసూరుతోనూ ఇటు ఒరిస్సాతోనూ ఉమ్మడి ప్రాజెక్టులగూర్చి జయప్రదంగా ఒప్పందాలు చేసుకున్నాడు. కృష్ణానది జలాల వివాదం ఎంతో దాక్షిణ్యంతో పరిష్కరించుకున్నాడు. షుమారు దశాబ్దంగా పరిష్కారం కాకుండా మిగిలిన బలిమెల ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం చేసుకొని వచ్చాడు.

వివాదాలు పెంచుకుంటే పెరుగుతాయి; తెంచుకుంటే తీరుతాయి అంటారు. పరిష్కారానికి మాత్రం మధ్యవర్తులక్కంటే ముఖాముఖి చర్చలేమేలని ముఖ్యమంత్రి వెంగళరావు నమ్మిన సూత్రం. అందుకే మైసూరు, ఒరిస్సా రాష్ట్రాలతో ఒప్పందాలు తేలికయినాయి. పొరుగు రాష్ట్రమంటే పరాయి దేశం కాదని అనుకోవాలి. ప్రయోజనకరమైన కార్యాలు లాభనష్టాల అంచనాతో కాక, జాతిమొత్తం శ్రేయస్సు దృష్టితో చూడాలి. ఈనాటి అత్యవసర పరిస్థితి ఆ విధమైన అవగాహనకు దోహదమిస్తున్నది కనుకనే ఈ ఒప్పందాలు సాధ్యమయినాయి.



ముఖ్యమంత్రి వెంగళరావు యీవారంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శంకర్రావు చవాణ్ తో రాజధానిలో జరిపిన చర్చలు, గోదావరి జలాల వివాద పరిష్కారానికి చేసుకున్న ఒప్పందం ఆయన రాజకీయజీవితంలో ఒక మైలురాయి. సంవత్సరాల తరబడి ముడిబడి, కోర్టులలోపడి మూలుగుతున్న యీ సమస్య నిముషాలమీద పరిష్కారసాధ్యమయిందంటే ఇద్దరు ముఖ్యమంత్రుల రాజకీయచాతుర్యానికి తార్కాణం.

కేంద్రంలో ఇంజనీరు మంత్రి కె. ఎల్. రావు యీ వివాదం వలన శాపగ్రస్తుడైనాడు; చివరకు పదవీ భ్రష్టతకూడా పొందాడు. చూస్తుండగా గోదావరి నీళ్ల

—కొరవ 6 వ పేజీలో

● ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పురోగమనంలో మరొక ముందడుగు
● కడపజిల్లాముంగిట నెల్లూరీయులు దిద్దుతున్న రంగవల్లిక
● ఒకటిన్నరకోట్ల రూపాయలతో రూపొందబోతున్న బృహత్ పథకం

ఆం. ప్ర. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లి., వారి సహకారంతో
వాషింగ్‌పౌడర్లు, గుడ్డలు ఉతికే కేకులు తయారుచేసే సంస్థ.

డిటెర్జెంట్స్ ఇండియా లిమిటెడ్

DETERGENTS INDIA LIMITED

1975 అక్టోబరు 9 తేది ఉదయం 10-40 గంటలకు
కడపజిల్లా - కోడూరులో

పరిశ్రమలశాఖ మంత్రి
శ్రీ పి. బసిరెడ్డి

శంకుస్థాపన
చేశారు.

శాసనసభాపతి
శ్రీ రేబాల దశరథరామురెడ్డి
అధ్యక్షించారు.

మీ ఆశీస్సులు కోరుతూ ...

జి. హరిశ్చంద్రారెడ్డి B. E; M. I. E.
మేనేజింగ్ డైరెక్టరు
డెటెర్జెంట్స్ ఇండియా లి.,

ఎం. వెంకటరత్నం ఐ. ఎ. ఎస్.,
మేనేజింగ్ డైరెక్టర్
ఆం.ప్ర. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

సామంతు సుబ్బారెడ్డి B. A. (Hons)
- మిగతా డైరెక్టర్లు.

మారిపోతున్న ప్రపంచం

# గుండెలదిరే రెండు సంఘటనలు

ప్రపంచం చిత్ర విచిత్ర గా మారిపో తున్నది దాని తీరే అంత! మొదట పోర్చు గల్‌లో, పిమ్మట స్పెయిన్‌లో జరిగే సంఘ టనలు చూస్తూవుంటే గుండెలదిరి పోతున్నది.

ఎటువంటి నిరంకుశ - నియంతృత్వ పోకడలుగల రాజ్యాలైనా ఒకనాటికి శిధి

చుండి జగన్నాథం

లంగాక తప్పదు. ప్రజాశక్తి విజృంభించి వాటిని ప్రజారాజ్యాలుగా మార్చకతప్పదు. ఆఫ్రికాలో దక్షిణాఫ్రికా, కేంద్రఆఫ్రికా (రోడిసియా) రాజ్యాలు జాత్యాహంకారంతో విర్రవీగి, కడకు శ్యామసుందర ప్రజా నాయకులకు లొంగి రావలసివస్తున్నది.

యూరప్‌లో, ప్రపంచాన్ని ధిక్కరించి, నియంతృత్వాలను నిరాఘాటంగా నడుపు తున్న స్పెయిన్, పోర్చుగల్ రాజ్యాల అధి పతులు ప్రజాశక్తిన వచ్చే పొంగును ఎది రించలేకపోతున్నది.

స్పెయిన్‌లో ఇంతకాలం నియంతృత్వం ఎందుకు వుండగలిగింది? అసలు ఆ సీమలో ఫాసిజం ఎట్లా రాగలిగింది?

బ్రిటన్‌వలెనే స్పెయిన్ సామ్రాజ్యాన్ని కలిగివుండెను. అమెరికా ఉత్తరభాగాన బ్రిటిష్ కాలనీలుండినవి (అవే ఇప్పుడు యు ఎస్ ఏ గా, కెనడాగామారిపోయినవి). కేంద్ర దక్షిణ ప్రాంతాలలోని సీమలలో స్పెయిన్ ఆధిక్యం, ఆధిపత్యం, ప్రభావం, పలుకుబడి విస్తారంగా వుండెను. బ్రిటిష్ సామ్రాజ్యం వలెనే స్పానిష్ సామ్రాజ్యం అంతరించింది. పిమ్మట బ్రిటన్ వలెనే స్పెయిన్ ప్రజారాజ్యం కావలెనని కోరింది.

కాని, ప్రపంచ పరిస్థితివలన అంత రాయం కలిగింది. రష్యా చక్రవర్తుల పెత్తనం ముగించుకుని, సోవియట్ యూనియన్ అయ్యేసరికి, ఆ ప్రళయాన్ని హర్షిస్తూ సామాన్య ప్రజలు, ద్వేషిస్తూ పాలకవర్గాలు కలవరం కలిగించినవి. అప్పటికే ప్రజాస్వామికంవున్న రాజ్యాలు, సోషలిజం కొంచెమో గొప్పో అనుభవించే రాజ్యాలు, దూరానవున్న అమెరికా సీమ-వీటి పాలకవర్గాలు రష్యా విప్లవానికి భయ పడలేదు.

కాని, ఇటలీలోని ముస్సోలిని, జర్మని లోని హిట్లర్ కమ్యూనిస్టు రాజ్యపద్ధతిలోని ఏకపార్టీ ప్రక్రియను అవలంబించి, దానిని రీ కొన్నారు. కమ్యూనిస్టు 'బూచి'నిచూపి, దేశంలోని అన్నివర్గములవారిని కంట్రోల్ చేసి, కమ్యూనిస్టుపార్టీకంటె ఉక్కిరిగా దేశాలను పరిపాలన చేశారు. యూదులపై హింసాకాండ జరిపిన హిట్లర్ దర్పాను

-కొరవ 8వ పేజీలో

రాపూరు జూనియర్ కాలేజి



రాపూరు జూనియర్ కాలేజి ప్రారంభోత్సవ దృశ్యం : ఒకవైపు కళాశాల దాతలు శ్రీమతి చేకొట్టి వనజాక్షమ్మ- పి. వి. కృష్ణయ్య, విద్యామంత్రి మండలి వెంకటకృష్ణారావు; ఇంకోవైపు-డి. ఐ. ఓ. సుబ్బారెడ్డి, కాకాణి రమణారెడ్డి, ఎస్. జనార్దనరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, ఆనం భక్తవత్సలరెడ్డి

# రెండు జయంతులు-

★ నెల్లూరుకు వన్నె, వాసి కల్గించిన గురుముఖ్యుడు దుర్భా శర్మ

★ శ్రీనాథుడు పారమార్థికంగా ఏమీ మిగుల్చుకోలేకపోయాడు

ఇది జయంతుల సీజనుగావుంది. ఈ నెలంతా జయంతుల సంబరాలే! మొన్న 1 తేదీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మ శత జయంతి; 5 తేదీ శ్రీనాథ జయంతి. రేపు



కీ॥ శే॥ దుర్భా సుబ్రహ్మణ్యశర్మ

18 తేదీ మొల్ల జయంతి, 19 తేదీ 'రామా యణ ప్రశస్తి' మొత్తానికి సారస్వతేయుల కిది పండుగనెల!

...

1 తేదీ టౌన్ హాల్లో దుర్భా శత జయంతి ఆడంబరాలు అట్టహాసాలు అట్టే లేకుండా, నిండుగా హుందాగా జరిగింది. ఎన్నదగిన స్థానిక కవిపండితులందరూ పాల్గొని, శర్మగారికి నివాళులర్పించారు.

అశోక గురుపూజమాదిరి సాగింది. శర్మ గారి ప్రధాన శిష్యుడు, శతజయంతి సంఘా ధ్యక్షుడు శ్రీ మోచర్ల రామకృష్ణయ్య అధ్య క్షించారు. ఈ శతజయంత్యుత్సవాలకు ప్రేరకశక్తి, మూలస్తంభం అనదగిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు సభను ప్రారంభించారు. శర్మగారి ఐరావతీ- లక్ష్మీశృంగారకుసుమమంజరి, వివేక చూడామణి, సౌందర్యలహరి, చింతామణి, అభినవ సుమతి శతకము-సంకలన సంపుటి- 'కావ్యవందనము'ని శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి లాంఛనప్రాయంగా ఆవి ష్కరించారు. శ్రీ ఆ రెల్ రెడ్డి ప్రసంగ ించారు.

నెల్లూరు సారస్వతరంగంలో వేదం వెంకటరాయశాస్త్రి తర్వాత గురుపీఠం అలంకరించినవారు శర్మగారు. విచిత్రమైన జీవితం ఆయనది. ఫారెస్టుశాఖలో గుమా స్తాగావుంటూ, 1920 లో వి.ఆర్. కాలేజీకి తొలి తెలుగు ప్రధానాచార్యుడుగా వచ్చారు. ఆనాటినుండి వారు గురుస్థానంలోవుంటూ, యువకులకు ప్రోత్సాహమిస్తూ, వారి రచ నలను సవరిస్తూ, మార్గదర్శకులుగా వుండే వారు. కవికోకిల దువ్వూరి రామిరెడ్డికూడా తన పద్యాలను శర్మగారికి చూపుతుండే వారు. శర్మగారు సమాజంలో, సాహి త్యంలో పెద్దమార్పులు తెచ్చినవారు కాద

కొరవ 11వ పేజీలో


HFL-1050

వచ్చింది! క్రొత్తగా విజయ్ 24-24-0

ఇస్తుంది మీకు పుట్లకొలది పంట

మన రాష్ట్రంలోని నేలల్లో ఫాస్ఫరస్ లోపం విస్తారంగా ఉంది. అధిక దిగుబడులు రావాలంటే ఈ ప్రాంతాల్లోని పొలాల్లో నత్రజనితో పాటు హెచ్చుమోతాదుల్లో ఫాస్ఫరస్ ఎరువులను కూడా వేయాల్సి ఉంటుంది. ఈ అవసరాన్ని గుర్తించి మద్రాస్ ఫర్టిలైజర్స్ సంస్థ క్రొత్తగా విజయ్ 24-24-0 ను ప్రవేశపెట్టింది.

విజయ్ 24-24-0 యూరియా, అమ్మోనియా ఫాస్ఫేటు కలిగియున్న రసాయనిక ఎరువు. ఇందులో నత్రజని, యూరియా, అమ్మోనియా రూపాల్లో ఉంది. ఫాస్ఫరం అంతా నీటిలో పూర్తిగా కరిగే రూపంలో ఉంది. ఈ విధంగా క్రొత్త విజయ్ 24-24-0 పంటలన్నిటికీ తక్కువ




కాలంలో పంటకువచ్చే ఇతర పైర్లకు అన్నివిధాల తగిన ఎరువు.


విజయ్ 24-24-0 వ్యవసాయ శాఖవారి సిఫార్సుల ప్రకారం అన్ని పైర్లకు అనువైనది.

విజయ్ 24-24-0, నాణ్యమైన ఎరువుల ఉత్పత్తికి పేరెన్నికగన్న మద్రాస్ ఫర్టిలైజర్స్ వారిచే తయారుచేయబడింది.

మీ హితుడు
స్నేహితుడు
విజయ్

VIJAY MADRAS FERTILIZERS

మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
మద్రాస్ 600 068



# కన్నడ ఇంటర్‌ప్రిటర్‌గా సుప్రీంకోర్టులో అదనపు ఉద్యోగం, అధిక ప్రతిఫలం

1817 మేనెలలో, నేను సెలవు సంపాదించుకొని, కొనిదేపుకు ప్రయాణమైనాను. నాభార్యను ఆమె తల్లిదండ్రులతో మద్రాసుకు తీసుకొనివచ్చాను. త్రిప్లికేనులో ఒక్టోబరులో ఆమె కాపురానికివచ్చే శుభ


> వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర
>
> – అనువాదం –
>
> డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

కార్యం జరిపించారు. నాభార్య అప్పటికి వ్యక్తురాలైంది.

నాతమ్ముడు వెంకటకృష్ణయ్య తన కుటుంబంతో మద్రాసువచ్చి నాతో కొన్ని నెలలపాటున్నాడు. ఇంకో సోదరుడు శర్రయ్య (1813 లో మామయ్య, ఇంకా ఇతరులతో నెల్లూరు బయలుదేరివచ్చినప్పుడు, ఇతడు శ్రీరంగపట్నంలోనే నిలిచిపోయినాడు) శ్రీరంగపట్నం వదిలి 1814 లో నెల్లూరు చేరుకున్నాడు 1816లో మద్రాసు వచ్చాడు నాసిఫార్సువల్ల మెక్కెరెల్‌గారు ఇతణ్ణి 1817లో నెలకు 5 వరహాల జీతం మీద ఇంగ్లీషు రైటరుపనిలో కుదిర్చారు. అప్పటివరకూ అతణ్ణి కాలేజిలో చేర్పించి, ఇంగ్లీషు చదివించాను. 1818 లో భద్రయ్యకు ప్రమాదకరమైన జబ్బుచేసింది. ఒళ్ళంతా నొప్పులూ, జ్వరతో నెల తరబడి అతడట్లానే వున్నాడు. 1818 లో రోజుల్లో అతడి వ్యాధి ఎంత ప్రబలంగా దంటే, ఇక అతడి ఆశ వదులుకోవడం కూడా జరిగింది. ఇంతకాలం ఉద్యోగంలో సెలవుపెట్టివుండడంవల్ల, ఆ ప్రభుత్వోద్యోగంకూడా పోయింది. వైద్యసలహానను సరించి అతణ్ణి నెల్లూరుకు పంపించవలసిన అగత్యం ఏర్పడింది. అతడికీ, కుటుంబానికీ పోషణార్థంగా నెలకు 7 రూపాయలు, నేను నిలువచేసుకున్న సొమ్మునుంచి అందే ఏర్పాటు చేశాను. (ఈ మొత్తం భూమి రూపంగా మార్పు చెందింది) అతడు, చెల్లెలు, అతడి భార్య, నేను ఏర్పాటుచేసిన సొమ్ముతో అప్పటినుంచి వేరుగా వుంటూ వచ్చారు.

పెత్తండ్రిగారికి పెంపుడిచ్చిన నా తమ్ముడు వెంకటకృష్ణయ్య, భార్య గర్భవతి అయి పురిటికి నెల్లూరు వెళ్ళవలసి

కొరవ 10 వ పేజీలో



# పాడి పరిశ్రమ–

## హరియానా, పంజాబుల ప్రగతి–మన రాష్ట్రం పురోభివృద్ధి

ఒదొర సిమెంటురేకుల పశువులసాల. దానికి రెండువైపుల కంచె (ఫెన్సింగ్) వేయబడి పశువులు స్వేచ్ఛగా తిరుగుటకు, తినుటకు, త్రాగుటకు తక్కని అవకాశం అక్కడ ఏర్పరచబడింది. షుమారు పాతిక కు మించిన లేత ఎరుపురంగుగల పాల పశువులు తిరుగాడుతున్నాయి. వాటికి మూపురాలులేవు, కొమ్ములులేవు; పాల భారంతో పొదుగులు పెద్ద గుమ్మడికాయల వలె క్రిందకు వ్రేలాడు తున్నాయి.

ఇది గ్రామస్థాయిలో నిర్మించబడిన ప్రయోగాత్మక పాడికేంద్రం. అందులో షుమారు 30 పాడి పశువులున్నాయి; పచ్చిక పెంపకానికి దానికి అనుబంధంగా ఐదు ఎకరాల పొలం కేటాయించబడివుంది. జొన్న, మొక్కజొన్న, నేపియర్, బర్సీమ మున్నగు పశుగ్రాస రకాలను సంవత్సరం పొడవునా సాగుచేస్తున్నారు. పాడిపశువు తినగలిగినంత పశుగ్రాసం యిక్కడ వేస్తున్నారు. పది లీటర్లకు పైన పాలు యిచ్చే ఆవులకుమాత్రం ఒకటి రెండు కిలోలు దాణా వేస్తున్నారు.

పశువులను తాళ్ళతో కట్టరు. అవి దొడ్డిలో స్వేచ్ఛగా తిరుగుతుంటాయి. ఈ ప్రయోగాత్మక పాడికేంద్రం మూడు సంవత్సరాలనుంచి నడుపబడుతున్నది. ఈ కేంద్రం సంవత్సరానికి 30 వేల రూపాయల నికర లాభం సంపాదిస్తున్నది. ఆశ్చర్యంకదూ? –కానేకాదు! ఇవి మన దేశవాళీ ఆవులుకావు. ఎక్కువగా పాలు యిచ్చే సంకరజాతి ఆవులు. ఇది హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ పట్టణంలో జాతీయ పాడిపరిశ్రమ పరిశోధనా కేంద్రమునందు రైతులకు ప్రదర్శన విభాగంగా ప్రసిద్ధి చెందింది.

మనదేశంలో సాహివాల్, థార్‌పార్కర్, సింధి జాతి ఆవులు పాలకు ప్రసిద్ధి చెందాయి. అట్లే బర్రెలలో ముర్ర, సుర్తి, మెహిసేన జాతులు విఖ్యాతిచెందాయి. ప్రపంచంలోని పాలఉత్పత్తి దేశాలతో పోల్చితే మనదేశం నాల్గవ స్థానాన్ని అలంకరిస్తుంది. మనకు పాలిచ్చే పశువుల సంఖ్య ఎక్కువేకాని, పాలదిగుబడి చాల తక్కువ. మన ఆవుకాని, బర్రె కాని సాలుకు సగటున 157 లీటర్ల పాలిస్తే, పాడిపరిశ్రమలో అభివృద్ధిచెందినదేశాలలో సాలుకు సగటున 3 వేల లీటర్లు యిస్తున్నాయి. అటువంటి దేశవాళి పశువులతో పాడిపరిశ్రమను పెట్టి లాభాలు రావాలంటే ఎట్లావస్తాయి?

పాడిపరిశ్రమ, ఒకపశువుతోకాని లేక పదింటితోకాని, లాభదాయకంగా వుంటే మంచి సంకరజాతి పశువులను పెట్టకోవడ మొక్కటేమార్గం. సంకరజాతి ఆవులు లాభదాయకమని వేరొకచోట ఇచ్చిన వివరాలు పరిశీలిస్తే తెలస్తుంది. ఈ వివరాలు దూడపుట్టి, కట్టి, ఈని పాలిచ్చే దశవరకు అని గమనించాలి–



శ్రీ టి. సుబ్బారావు
(మిల్క్‌ప్రాజెక్టు మేనేజరు)

కర్నాల్‌లోని పాడి పరిశ్రమ పరిశోధనా కేంద్రంలో బ్రౌన్‌స్విస్ (విదేశ ఆబోతు), సాహివాల్ ఆవు (మనదేశపు మంచి ఆవు) కలిపిన ఫలితంగా జన్మించిన సంకరజాతి ఆవులకు కరణ్ స్విస్ అని పేరుపెట్టారు. మంచి కరణ్‌స్విస్ ఆవు రోజుకు 43 లీటర్లు పాలిచ్చినట్లు రికార్డు అయింది. మన దేశవాళీ ఆవుల పాల ఉత్పత్తిని దీనితో పోల్చిచూడండి! సంకరజాతి ఆవులను సృష్టించుకోవడం పెద్ద పనేమికాదు. మన దేశవాళీ పశువులకు ఇతరదేశ పశువుల వీర్యముతో ఇంజెక్షను చేస్తే ఉత్తమజాతి ఆవులను పొందవచ్చు. ఈ విషయంలో మీ పశువుల డాక్టరును సంప్రదించండి.

దేశంలోవున్న కొద్ది మంచిజాతి పశువులు ఉత్తరదేశంలోవుండిపోయాయి మంచి బర్రెజాతికూడా ఉత్తర రాష్ట్రాలలోను, గుజరాత్‌లోను నిల్చిపోయింది మంచిజాతి పశువులుండడం ముఖ్యంకాదు; వాటిని సక్రమంగా మేపడం అంతకన్నా ముఖ్యం. సక్రమంగా మేపకుంటే మంచిజాతి పశువులుకూడా తగినంతగా పాలివ్వవు.

–కొరవ 8వ పేజీలో


# మనజాతి మేలుకొన్నది

మనజాతి మేలుకొన్నది
అంతర్వాణి ప్రబోధం విన్నది
తన శక్తి తాను తెలుసుకున్నది
"ఇక పదండి ముందుకు" అన్నది.

మన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ భారతమాత మెడలో యిరవై మణిపూసలహారం వేసింది. ప్రగతిపథంలో మరొక ముందడుగువేసింది ఆ మణికాంతుల ధగద్ధగలు యిప్పుడు దేశమంతటా అల్లుకుంటున్నాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో....................

ఆకాశమంటిన ధరలు అంతలో తగ్గిపోయాయి భూసంస్కరణల అమలు కృషి శరవేగంతో జరుగుతోంది. ఈ యేడు జూన్ నెలాఖరునాటికి 16 లక్షల 50 వేల యకరాలకుపైగా బంజర్లు పేదవారికి పంచారు. మార్చి నెలాఖరునాటికి లక్షా ఎనభై అయిదువేల కుటుంబాలకు - అంటే బలహీనవర్గాలవారికి - ఇండ్ల స్థలాలు యిచ్చారు భారీ మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల కేటాయింపు రూ. 38 కోట్లనుండి రూ. 49 కోట్లకు పెంచారు. విద్యుచ్ఛక్తిమీద ప్రణాళిక పెట్టుబడి రూ. 53 50 కోట్లకు పెరిగింది.

ఈ యేడు మనరాష్ట్రం రూ. 10 కోట్ల విలువచేసే–ఎగుమతికి పనికివచ్చే చేనేతవస్త్రాలను ఉత్పత్తి చేస్తుంది. ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయం, రాష్ట్రవిద్యుచ్ఛక్తిసంస్థ రోడ్డు రవాణా సంస్థలలో 600 మందికి శిక్షణ యిస్తారు.

**ఇందులో మన రాష్ట్రానిదే ప్రథమ తాంబూలం.**

సమాచార, పౌర సంబంధ శాఖ, హైదరాబాదు.

DIPR No. 24/75-76, Letter No 746/C3/Advt/75/ Dt. 25-9-75·

జమీన్‌రైతు

ప్రధాని ఆర్థిక కార్యక్రమానికి మద్దతుగా

# గూడూరులో వుత్తేజకరమైన వుత్సవం

పూలమాలల వ్యవహారాల్ని, సన్మానాల ముఖ్యత్వాగుడు — మనవిద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు సుఖం ఎరు

### మంత్రులు

గని, సుఖం మరగని తీరు, ఓపిక అన్నది ఆయనకు ఓనమాలతో అలవడిన లక్షణంగావుంది! మొన్న 1 తేది కృష్ణారావు గారు మనజిల్లాలో రెండు జూనియర్ కాలేజీలకు రిబ్బను కత్తిరించడం; వాకాడు, చిందూరు వగైరా ప్రాంతాలు తిరగడం, సభల్లో పాల్గొనడం — ఇవన్నీ ఒక ఎత్తయితే, హెచ్చుతక్కువ రెండుగంటలసేపు గూడూరు వీదుల్లో కాలినడకన, వంటెపై రెగగట్టి ఊరేగింపులో నడవడం ఒక్కటే ఒకెత్తు. కారుదాటి తప్ప, కాలిదాల ఎరుగని మంత్రుల పర్యటనల్లో ఇదికూడా ఒక మినహాయింపు!

ప్రధాని ఇరవైసూత్రాల ప్రణాళికకు వ్యవహారబలం కల్పించడానికి ఎం. పి. శ్రీ ఎన్. జనార్దనరెడ్డి సారథ్యంలో, కాంగ్రెసు,

—కొరవ 11వ పేజీలో




గూడూరు ఉత్సవంముందు నడుస్తున్న మండలిమంత్రి, ఆనం సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి, కుమారస్వామిరెడ్డి ప్రభృతులు

# పొదిలిలో యూనివర్శిటీ!

## —కాలేజి ప్రారంభోత్సవ సభలో ప్రస్తావన

పొదిలిలో యేమిటి, యూనివర్శిటీ యేమిటి? కడకొక కాలేజికైనా నోచుకోని పొదిలిలో యూనివర్సిటీయా? ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెక్కు తుందా? —అని ఆశ్చర్యపోతున్న పాఠకమహాశయులారా, కొంచెం ఓపికతో వినండి—

పొదిలిలో ఏకమ్మున రెండు జూనియర్ కాలేజీలకు ప్రారంభోత్సవాలు. అక్టోబరు 1 తేది ఏంపుణ్యం చేసుకున్నదోకానీ, ఆ రోజున నెల్లూరు, ఒంగోలు జిల్లాల్లో వెరసి మూడు జూ. కా. లు, ఒక డిగ్రీ కాలేజి వెలిశాయి! ఆ పొదిలి సభలో వచ్చిందే యూనివర్సిటీ ప్రస్తావన.

తరతరాలుగా అలక్ష్యం చేయబడ్డ ప్రాంతాలు పొదిలి, దర్శి, కనిగిరి తాలూకాలు. ఇంతవరకు ఈ తాలూకాల్లో ఎక్కడా ఒక్క డిగ్రీ కాలేజి లేయినాలేదు. ఇరవయ్యోశతాబ్దం డెబ్బయ్యోవడిలో ఎట్లా అయితేనేం, కనిగిరిలో ఒక జూ. కా. వెలిసింది.

వచ్చే ఇన్నాళ్ళకు పొదిలిలో ఒక డిగ్రీ కాలేజి, ఒక జూనియర్ కాలేజి స్థాపింపబడ్డాయి. ఆ రెండు విద్యా దీపికల్లో ఒకటి వాసవి ఆదర్శ విద్యాసమితి వెలిగించింది;

### మా ఒంగోలు విలేఖరి

మరొకదానికి ప్రభుత్వమే పుణ్యం కట్టుకొంది.

ప్రభుత్వ జూ. కా. ని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రారంభించారు; ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షించారు. సమితిరాజా శ్రీ కాశిరెడ్డి పొదిలికి బాలికల హైస్కూలు కావాలని అడిగాడు. సమితివారు ఇల్లిస్తే, మేము స్కూలిస్తాం—అన్నారు విద్యామంత్రి. గదులకు తమపేర్లు పెడితే, దాతలకు కరువులేదని హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వి. ఎల్. నారాయణ అన్నారు. అందుకు అభ్యంతరంలేదని మంత్రి అన్నారు.

వాసవి ఆదర్శ విద్యాసమితి నిర్వహణలో ఏర్పాటైన డిగ్రీకాలేజికి ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి రిబ్బను కత్తిరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య సంఘకార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ కె. రోశయ్య మనరాష్ట్రంలో ఆరవ విశ్వవిద్యాలయం నెలకొల్పి, దానికి వాసవి యూనివర్సిటీ అని నామకరణం చేస్తే తమసంఘం 25 లక్షలు యివ్వగలదని అన్నారు.

సభను అధ్యక్షించిన మంత్రి కృష్ణా

—కొరవ 11వ పేజీలో

# జిల్లాకు వంగల్లు సేవలు

## —చిత్రపటావిష్కరణ సభలో ప్రశంసలు

నిన్నటి కామరాజ్‌ను రేపటికి మరచిపోతున్నాం. అందుకే, జీవం వుండగానే విగ్రహాలు పెట్టించుకోవాలనుకుంటున్నారు, అధికారంలో వుండగానే చిత్రపటాలు వేయించుకోవడం, శిలావిగ్రహాలు నాటించుకోవడం, నామకరణాలు చేయించుకోవడం జరిగిపోతున్నాయి!

ఐతే మన నెల్లూరు భూమి తనఖాబ్యాంకీయులకు మాత్రం మరపు సహజం కానట్లుంది. తమ బ్యాంకు మాజీఅధ్యక్షుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి మరణించి పిల్ల దాటిపోయినా, వాళ్ళకు మరపురాలేదు. గదానికివ్వాలే గుర్తొచ్చిందా అన్నట్లు, మొన్న 3 తేది స్వర్గీయ కోదండరామరెడ్డి చిత్రపటావిష్కరణ జరిపించారు; ఆ సన్మానంగానైనా మందిపని చేశారు.

వంగల్లు పటావిష్కరణకు, ఆం. ప్ర. భూ. త. బ్యాంకు పర్సన్ ఇన్చార్జ్ శ్రీ బి. రత్నసభాపతి సన్మానంకూడా జోడించి,



కో. రా. వంగల్లు

శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతన కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో రెండు కార్యాలూ ముచ్చటగా జరిపించారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి వంగల్లు పటాన్ని ఆవిష్కరించారు.

నెల్లూరు భూ. త. బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఎన్. హరిశ్చంద్రారెడ్డి స్వాగతిస్తూ, స్వర్గీయ వంగల్లు చిత్రపటాన్ని ఆవిష్కరించాలనే తలంపు చాలాకాలంగా వున్నా కాలం కలిసిరాక, వాయిదాలువేస్తూ వచ్చిందన్నాడు. రత్నసభాపతిగారు అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే భూ. త. బ్యాంకుల్లో గణనీయమైన మార్పు వచ్చిందన్నాడు.

వంగల్లు కోదండరామరెడ్డి జిల్లాకు చాలాకాలం నాయకత్వం వహించి, ఎనలేని సేవచేశారని; బెజవాడ గోపాలరెడ్డిగారి అనుచరుడుగా ఆయన రాజకీయ రంగంలో

—కొరవ 11వ పేజీలో

ఐఓబి వారి ధర్మమా అని
తిరిగి నా వ్యవసాయం
మొదలు పెట్టగలిగాను



గత రెండేళ్ళనుండి వానవర్షాలు లేకపోవడంతో... ఉన్న ... కాడి ఎద్దు అమ్ముకున్నాను. దినుసులువద్దా పొలంపండించుకుందామన్నా ఏం ఆస్కారంలేదు.

ఐఓబి వారు రైతులకు ధన సహాయం చేస్తున్నారని విన్నాను. దగ్గరలో ఐఓబి బ్రాంచి మ్యానేజరుని కలుసుకున్నాను. ఆయన ఎంతో ఆదరాభిమానాలతో స్వాగతం ఇచ్చాడు. నా కథ అంత విని నా పొలాన్ని చూశాడు. ఆయన ఇచ్చిన సలహా ప్రకారం ఐఓబి వారు నాకు అప్పు మంజూరుచేశారు. పొలంలో పంపుసెట్టు పెట్టించాను. నేలచదును చేయించాను. IR 20 వేశాను. పంట పుష్కలంగా పండింది. నా ఆదాయం బాగా పెరిగింది. ఐఓబి వారి సొమ్ము వాయిదాల ప్రకారం చెల్లించడమే గాక అందులో సేవింగ్సు బ్యాంక్ ఖాతా కూడా తెరిచాను. బ్రాంచి మ్యానేజరు తిరిగి పొలంపండించుకోడానికి పశువులు కొనుక్కోడానికి అప్పు ఏర్పాటుచేయించారు.

వ్యవసాయ అభివృద్ధి పథకంక్రింద మా గ్రామాన్ని వారు తీసుకొన్నారు. గ్రామవాసులంతా అవకాశాన్ని వినియోగించుకొని లాభపడుతున్నారు. క్రొత్తగా నూతులు త్రవ్వించుకోడానికి, ఉన్న నూతులను లోతుచేయించడానికి పంపుసెట్లు, ట్రాక్టర్లు, స్ప్రేయర్లు ఏర్పాటు చేయించుకోడానికి ఐఓబి వారిచ్చే ధన సహాయం ఎంతో సహకారిగా వుంటుంది. ఇంతేగాకుండా కోళ్ళఫారాలు, ..., ఎనుముల పెంపకం, పెస్టిసైడుల అమ్మకం మొదలైన కార్యక్రమాలతో డబ్బు చేసుకోడానికి, అప్పులు ఏర్పాటుచేయడానికి ఐఓబి వారు సహాయపడతారు.

మీరూ ఐఓబి సహాయాన్ని ఎందుకు పొందకూడదు? క్రింద సూచించిన కూపన్‌ను పూర్తిచేసి ఐఓబి వారి వ్యవసాయ అభివృద్ధి పథక వివరణ పుస్తకాన్ని తెప్పించుకోండి.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
మీ ఔన్నత్యాన్ని కోరే ఉన్నమ మిత్రుడు

... 600 002

విజయీభవ!

మీ ఆదరణే మా ఆదర్శం

# శ్రీ బృందావన్ హోటల్

నాంపల్లి స్టేషన్ రోడ్డు హైదరాబాదు-500001.

Grams:
BRINDAVAN.

ఫోన్లు: 44581 (5 లైన్లు)
40176 (3 లైన్లు)

ఫోన్: 961

# పద్మశ్రీ ఫైనాన్షియర్స్

రిజిష్టర్డు నెం. 6865

14/83, మన్నెంవారివీధి - నెల్లూరు - 524001

బెనిఫిట్ - కం - సేవింగ్స్ స్కీము

14-10-75 మంగళవారం ఉదయం 10 గంటలకు

నెల్లూరు శిఖరంవారివీధిలోని శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ నిలయమందు

ప్రథమ డ్రా జరుపబడును

మెంబర్లుగా చేరదలచుకొన్నవారు త్వరపడండి. డ్రా రోజున మెంబర్లు తప్పక హాజరు కావలెను.

PADMASREE FINANCIERS NELLORE

1. చిట్టిబోయిన ఇందిరమ్మ
W/O. క్రిష్ణయ్య
తత్తేళావారిపేట-నెల్లూరు-3.
2. కొప్పూరు కోటేశ్వరరావు,
చిన్నబజారు-నెల్లూరు-1.
3. రాపూరు కోదండరామనాయుడు
నిడిగుంటపాళెం-నెల్లూరు తాలూకా.
4. చుక్కపల్లి క్రిష్ణయ్యనాయుడు,
నిడిగుంటపాళెం, నెల్లూరు తాలూకా,
5. పులిమి సరోజనమ్మ,
W/O. సుబ్బారెడ్డి,
మూలాపేట-నెల్లూరు-3.
6. శిఖరం వెంకటసుబ్బయ్య,
శిఖరంవారివీధి-నెల్లూరు-1.
7. నెమళ్ళపూడి వసంతమ్మ,
W/O. లక్ష్మారెడ్డి
పాత ఆస్పత్రిరోడ్డు-నెల్లూరు-1.
8. కొప్పూరు వెంకటసుబ్రహమణ్యం,
వణతులవారివీధి, నెల్లూరు-1
9. రావి వసుందరాదేవి,
W/O. నరసింహులునాయుడు,
మన్నెంవారివీధి, నెల్లూరు-1.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.